1 St Happy Work Anniversary. Year

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 272 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 272 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 10 September 2025 PAGES : 8 PRICE : 3/-


## ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు: మంత్రి కందుల దుర్గేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)



తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. నిడదవోలు శాసనసభ్యుడిగా ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మరో రూ.180 కోట్లతో పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. నిడదవోలు పట్టణంలోనే -మిగతా 2లో

## ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 09)

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.



పదవీకాలం విజయవంతంగా పూర్తి చేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. దేశ సేవ, పురోగతికి రాధాకృష్ణన్ పనిచేస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆయన అపార జ్ఞానం, అనుభవం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. రాధాకృష్ణన్‌కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సీపీ రాధాకృష్ణన్.. అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారు: ప్రధాని మోదీ




# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...



- తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్
- తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు
- జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి
- రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి
- పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల
- పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం
- రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, -మిగతా 2లో

## జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారు జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు -మిగతా 2లో

## భారత్‌కు డాలర్ డేంజర్.. పసిగట్టి పసిడిని పట్టి..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 09)

పరాయి సొమ్ము పాము వంటిది అంటారు.. కానీ, మన సొమ్ము పరాయి వాళ్ల వద్ద ఉంటే అది అనకొండలాంటిది. ఎప్పుడోకప్పుడు మన భవిష్యత్తును మింగేస్తుంది. ఈ పాఠం రష్యాకు బాగా తెలుసు..! ఉక్రెయిన్ యుద్ధ సమయంలో అమెరికా , పశ్చిమదేశాలకు కోపం వచ్చి దానివద్దనున్న 300 బిలియన్ డాలర్ల రిజర్వులను స్తంభింపజేసింది.భారత్‌కొన్నాళ్ల నుంచి డాలర్లను కాకుండా భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ ట్రెండ్ ట్రంప్ టారిఫ్‌లు విధించడానికి ముందే మొదలుపెట్టింది. కేవలం డాలర్లలోనే రిజర్వులను దాచడం సురక్షితం కాదని గమనించింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం ట్రెజరీ సెక్యూరిటీల్లో భారత పెట్టుబడులు జూన్‌లో 227.4 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అంతకుముందు నెలలో ఇవి 235.3 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు చెబుతున్నాయి. ఏడాది క్రితం ఇదే సీజన్‌లో 242 బిలియన్ డాలర్లు. మరోవైపు ఆర్బీఐ పుత్తడి కొనుగోళ్లను పెంచింది. రిజర్వులను కేవలం ఒక్కచోటే కాకుండా వేర్వేరు రూపాల్లో ఉంచాలని ఆర్బీఐ నిర్ణయించినట్లు గత వారం ఆర్థిక మంత్రి సీతారామన్ కూడా పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ వద్ద 694 బిలియన్ డాలర్ల రిజర్వులు ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే నాలుగో అతిపెద్దది.

### ప్రపంచం కూడా బంగారం వైపే..

ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఉన్నా.. మరోవైపు జూన్‌లో ఇతర దేశాలు ట్రెజరీ సెక్యూరిటీల్లో -మిగతా 2లో

## గత ప్రభుత్వం పన్ను వసూలు చేసింది కానీ.. చెత్తను తొలగించలేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)

డోన్ నేరవిభాగం: గత ప్రభుత్వం పన్ను వసూలు చేసింది కానీ చెత్తను తరలించలేదని పురపాలక మంత్రి నారాయణ అన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తరలించకుండా అలాగే వేదిలేశారని విమర్శించారు.



మంగళవారం నంద్యాల జిల్లా డోన్‌లో డంపింగ్ యార్డ్‌ను మంత్రి నారాయణ, డోన్ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. -మిగతా 2లో

## భారత నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు అభినందనలు: నారా లోకేశ్

భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నిక

రాధాకృష్ణన్ అనుభవాన్ని, పాలనాదక్షతను కొనియాడిన లోకేశ్

ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత దేశానికి ఎంతో మేలు చేస్తుందని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 09)

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు ఏపీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం -మిగతా 2లో

## సైద్ధాంతిక పోరు కొనసాగుతుంది - జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 09)

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నానని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతం అనేది కేవలం విజయం ద్వారానే కాదని.. చర్చలు, అసమ్మతి, భాగస్వామ్య స్ఫూర్తితోనూ సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితం తర్వాత 'ఎక్స్'లో స్పందించిన ఆయన.. సైద్ధాంతిక పోరు మరింత శక్తితో కొనసాగుతుందన్నారు. -మిగతా 2లో

## ఆర్ఎస్ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు: షర్మిల

తెలుగు బిడ్డకు కాకుండా బీజేపీ అభ్యర్థికి ఓటేశారని విమర్శ

మోదీ ప్రయోజనాల కోసమే మూడు పార్టీలు పనిచేశాయని ఆరోపణ

జగన్ తన కేసుల నుంచి బయటపడేందుకే కేంద్రానికి దాసోహమన్న షర్మిల

రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు, పవన్ తాకట్టు పెట్టారని ధ్వజం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 09)



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏపీలోని ప్రధాన పార్టీల వైఖరిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగు వ్యక్తి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా, బీజేపీ-ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు తెలుగు జాతికి తీరని ద్రోహం చేశాయని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ చర్యను తెలుగు జాతికి చీకటి రోజుగా ఆమె అభివర్ణించారు. "తెలుగు జాతికి నేడు చీకటి రోజు. ఆత్మగౌరవమే అజెండా అని టీడీపీ, పదవుల కన్నా జాతి ప్రయోజనం ముఖ్యమని జనసేన, తెలుగే లెస్స అని

## ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు: మంత్రి కందుల దుర్గేశ్

రూ.105.80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మతులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనుల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.40 కోట్లతో 60 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వంతో చర్చించి జులై 2024లో ఎర్రకాలువ ముంపునకు గురై 3071.41 హెక్టార్లలో పంట నష్టపోయిన 4631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేయించానని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. దశాబ్దాల కల అయిన ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. పర్యాటక మంత్రిగా వచ్చిన అవకాశంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేసి 4 కోట్లతో పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు.

పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**అధికారులు తెలిపిన వివరాలు...**

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## భారత్‌కు డాలర్ డేంజర్.. పసిగట్టి పసిడిని పట్టి..

వాటాలను పెంచుకొన్నాయి. అదే సమయంలో డాలర్ రిస్క్‌ను తగ్గించుకొనేందుకు బంగారం కొనుగోళ్లను కూడా పెంచాయి. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కేంద్ర బ్యాంకుల నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌తో యుద్ధం సందర్భంగా అమెరికా తీసుకొన్న ఓ నిర్ణయం దీనిలో కీలక పాత్ర పోషిస్తోంది. నాడు రష్యాకు ఉన్న డాలర్ రిజర్వులను అమెరికా స్తంభింపజేసిందని ఇండస్‌ఇండ్ బ్యాంక్ చీఫ్ ఎకానమిస్టు గౌరవ్‌కపూర్ పేర్కొన్నారు. ఇవి అత్యధికంగా 330 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని బ్రూకింగ్స్ సంస్థ అంచనా వేసింది. రష్యా వంటి పెద్ద దేశం రిజర్వులనే

## మొదటిపేజీ తరువాయి

అమెరికా స్తంభింపజేసి బెదిరించింది. ఇక ప్రపంచంలో ఏ దేశాన్నైనా ఇలానే చేయగలదనే భావన ప్రబలింది. దీంతో చాలా కేంద్ర బ్యాంక్‌లు డాలర్ నిల్వలను తగ్గించుకొంటున్నాయి.

**ట్రంప్ కార్యవర్గం ఉద్రిక్త ప్రకటనలతో ప్రకంపనలు..**

భారత్-అమెరికా మధ్య అభిప్రాయభేదాలు ఆగస్టులో తారస్థాయికి చేరాయి. దీంతో మన దేశం నుంచి వెళ్లే దిగుమతులపై ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను 50శాతానికి పెంచింది. ఆసియాలో అత్యధిక పన్నులు చెల్లిస్తున్న దేశంగా మారాము. ఇటీవల అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ భారత్, చైనా చెడ్డ దేశాలని.. ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు అందిస్తున్నాయని వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కార్యవర్గంలోని వాణిజ్య సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ మరో అడుగు ముందుకేసి.. భవిష్యత్తులో భారత్ వచ్చి ట్రంప్‌నకు క్షమాపణలు చెప్పి మరీ డీల్ చేసుకొంటుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా లేకుండా తాము ముందుకు వెళ్లలేమని తెలుసుకొంటుందన్నారు.

ఇక ట్రంప్ సలహాదారు పీటర్ నవారో సంగతి సరేసరి. రోజుకో రకంగా బెదిరింపులు, ఆరోపణలతో మీడియా ముందుకువస్తున్నారు. ఒక దశలో అమెరికా డాలర్లతో రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. డాలర్ వినియోగానికి సంబంధించిన ఆంక్షలు విధిస్తే భారత్‌కు ఇబ్బందికరమే.

మరోవైపు మన ఔట్ సోర్సింగ్, సాఫ్ట్‌వేర్ రంగాన్ని టార్గెట్ చేయాలని పదేపదే ట్రంప్ అనుచర వర్గం ప్రకటనలు చేస్తోంది. ఇవన్నీ భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.

**బంగారం నిల్వలు భారీగా..**

రిజర్వ్ బ్యాంక్ (%ష్ట్రఔ౹%) గణాంకాలను పరిశీలిస్తే ఇటీవల కాలంలో బంగారం నిల్వలు గణనీయంగా పెంచినట్లు అర్థమవుతోంది. గతేడాది ఇవి 841.5 టన్నులు ఉండగా.. ఇప్పుడు అవి 880 మెట్రిక్ టన్నులకు చేరింది. దీనికితోడు విదేశాల్లోని బంగారం నిల్వలను స్వదేశానికి తెచ్చే ప్రక్రియను కూడా వేగవంతం చేసింది. 2020లో ఈ నిల్వలు 292 టన్నులు ఉండగా.. ఇప్పుడు అవి 512 టన్నులకు చేరాయి. గతేడాది ధన్‌తేరస్ సమయంలోనే భారత్ 102 టన్నుల బంగారాన్ని (%స్త్రళిజిఖి%) బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది. భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఈ తరలింపు జరిగింది. మరో 300 టన్నులకు పైగా బంగారం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ సంరక్షణలో ఉంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద గోల్డ్ రిజర్వు కేంద్రం ఇదే. లండన్ బులియన్ మార్కెట్లో అవసరాల వేళ వేగంగా నగదు రూపంలో మార్చేందుకు అక్కడ ఉంచారు.

**జీ20 దేశాల్లో భారత్‌లోనే నిరుద్యోగ రేటు తక్కువ**

ఇటీవల ఆర్బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ మైఖెల్ పాత్రో రాసిన ఓ వ్యాసంలో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. "విదేశాల్లో దాచిపెట్టే దేశ బంగారు రిజర్వులను సంక్షోభ సమయం లేదా ఆంక్షలు విధించడం, స్తంభించేయడం, జప్తు చేయడం చేస్తే దక్కించుకోవడం కష్టమైపోతుంది" అని పేర్కొన్నారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించి.. మన ఆస్తులను వివిధ మార్గాలకు మళ్లించడాన్ని ఇది గుర్తుచేస్తుంది. పాత్రో ఐదేళ్లపాటు రిజర్వ్ బ్యాంక్‌లో సేవలు అందించారు. గవర్నర్‌గా శక్తికాంత దాస్ హయాంలో మన దేశం బంగారం కొనుగోలు చేయాలనే నిర్ణయంలో ఈయన కీలక భూమి పోషించారు.

## గత ప్రభుత్వం పన్ను వసూలు చేసింది కానీ.. చెత్తను తొలగించలేదు

"గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను అక్టోబర్ 2 లోపు రీసైక్లింగ్ చేస్తాం. 2014-19లో చంద్రబాబు 10 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్ ఇచ్చారు. దీంట్లో ఒకటి గుంటూరు, మరొకటి విశాఖపట్నంలో పూర్తయ్యాయి. అవగాహన లేక వైకాపా ప్రభుత్వం 8 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లను నిలిపివేసింది. గత ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులను కడుతూ, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. వచ్చే ఏడాది మార్చిలోపు రాష్ట్రంలో టిడ్కో గృహాలను పేదలకు అందిస్తాం. రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో వైకాపా ప్రభుత్వం వార్డుల విభజనను అస్తవ్యస్తంగా చేసింది, వాటిని సరిచేస్తాం" అని మంత్రి పేర్కొన్నారు.

## భారత నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు అభినందనలు: నారా లోకేశ్

ఒక ప్రకటన విడుదల చేశారు. రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన లోకేశ్, ఆయన సేవలను కొనియాడారు.

ప్రజాసేవలో సీపీ రాధాకృష్ణన్‌కు ఉన్న అపారమైన అనుభవం, ఆయన రాజనీతిజ్ఞత దేశానికి ఎంతగానో మేలు చేస్తాయని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఆయన తన పదవీకాలంలో వివేకం, గౌరవంతో ప్రజలకు విజయవంతంగా సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. రాధాకృష్ణన్ నాయకత్వంలో దేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్‌ఎస్‌ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు: షర్మిల

నేడు తీరని ద్రోహం. రాజకీయాలకు అతీతంగా, అత్యున్నత పదవికి తెలుగు బిడ్డ పోటీ పడితే, ఆర్‌ఎస్‌ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు. తెలుగు ప్రజల ప్రయోజనాల కన్నా.. స్వలాభమే ధ్యేయంగా.. మత పిచ్చి మోదీ గారికి మోకాళ్లొత్తడమే లక్ష్యంగా టీడీపీ, వైసీపీ, జనసేన చేసిన నీచ రాజకీయాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ అభ్యర్థికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ఓటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి ఓటు వేయకపోవడం అత్యంత బాధాకరం. తెలుగు పార్టీలు తెలుగు బిడ్డకు మద్దతుగా నిలవకపోవడం అత్యంత దురదృష్టకరం. జాతీయ స్థాయిలో తెలుగు జాతికి జరిగిన ఘోర అవమానం.

చంద్రబాబు గారిని, జగన్ మోహన్ రెడ్డి గారిని, పవన్ కల్యాణ్ గారిని సూటిగా ప్రశ్నిస్తున్నాం. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కంటే మోదీ గారితో స్వప్రయోజనమే మీకు ముఖ్యమా...? పోటీలు పడి మోదీ దగ్గర మోకరిల్లాల్సిన ఖర్మ ఎందుకు పట్టింది..? రాష్ట్రానికి బీజేపీ చేసిన మోసం మీకు కనిపించలేదా...? 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి గొంతు కోసిన విధానం గుర్తుకు రాలేదా...? ఢిల్లీని మించిన రాజధాని కడతామని 11 ఏళ్లుగా దగా పడ్డామని అనిపించలేదా...? రాష్ట్ర జీవనాడి పోలవరంలో జీవం తీసేస్తే మీలో చలనం లేదా...? విశాఖ స్టీల్ ను పబ్లిక్ గా అమ్ముతుంటే మీకు రోషం లేదా...? దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. మీరు ఎలాగో కీలుబొమ్మలు... కనీసం సుదర్శన్ రెడ్డి గారిని గెలిపించుకుంటే రాష్ట్రం గురించి అడిగే స్వరం ఢిల్లీలో ఉండేదన్న సోయి లేకపోవడం బాధాకరం.

కూటమి పార్టీలతో తోడుగా పోటీపడి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసినందుకు వైసీపీ సిగ్గుపడాలి. ప్రతిపక్షంలో ఉంటూ, ప్రతిపక్షాల అభ్యర్థిని కాదని అధికార పక్షానికి మద్దతు ఇవ్వడం ప్రపంచంలోనే ఇదొక వింత. ఇక రాష్ట్రంలో వైసీపీకి ప్రతిపక్షం, ప్రజల పక్షం అని చెప్పుకోవడానికి అర్హత లేదు. అపోజిషన్ ముసుగులో రాష్ట్రంలో జగన్ గారు కూడా బీజేపీ పక్షమే. బీజేపీకి అవసరమైనపుడు పనికొచ్చే పక్షమే. ఐదేళ్లలో దోచుకున్నది దాచుకోవడానికి కేంద్రానికి బానిస అయ్యారు. కేసులకు భయపడి మోదీ గారికి దాసోహం అన్నారు. తనను తాను రక్షించుకునేందుకు దత్తపుత్రుడిగా అవతారం ఎత్తి తెలుగు జాతికి జగన్ గారు నేడు చేసింది తీరని ద్రోహమే" అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.

## సైద్ధాంతిక పోరు కొనసాగుతుంది - జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

ఈ సందర్భంగా విపక్ష కూటమి పార్టీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విపక్షాల అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్ఫూర్తివంతమైన పోటీ కొనసాగించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇది కేవలం ఎన్నిక మాత్రమే కాదని, సైద్ధాంతిక పోరు అని అన్నారు. ఈ ఎన్నికలో విజయం సాధించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ.. అది కేవలం 'అంక గణిత' విజయమేనని, అధికార పార్టీకి నైతికంగా, రాజకీయంగా ఓటమేనని అభిప్రాయపడ్డారు. విపక్షాల కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 40శాతం ఓట్లు పొందారని, గత (2022లో) ఉపరాష్ట్రపతి ఎన్నికతో పోలిస్తే ఈసారి ఉత్తమ ఫలితం సాధించామన్నారు. ఈ ఎన్నికల్లో విపక్షాలు ఏకతాటిపై నిలిచాయని చెప్పారు.

## సీపీ రాధాకృష్ణన్.. అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారు: ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 09)

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈమేరకు మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము , ప్రధాని నరేంద్ర మోదీ , కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలి. - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నా. - ప్రధాని నరేంద్ర మోదీటేబుల్ టెన్నిస్ ఛాంపియన్.. భాజపా నమ్మకస్తుడు.. కొత్త ఉపరాష్ట్రపతిసమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుంది. - కేంద్ర హోంమంత్రి అమిత్ షా నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం. - కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. - మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

## జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారు జీవీ ఆంజనేయులు

కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు.



## ఢిల్లీలో కాళ్ల బేరాలు..ఏపీలో వీధి నాటకాలా మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 9)

వైసిపి పార్టీ చేసే అన్నదాత -పోరుబాట డ్రామాని రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరుడు నమ్మడు..యూరియా సమస్య దేశమంతా ఉంది. కానీ ఏపీ పై ఆ ప్రభావం పడకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి మంగళవారం కూడా 50 వేల టన్నులు రాష్ట్రానికి కేటాయింపజేశారు నారా చంద్రబాబు నాయుడు అని వెల్లడించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ సీజన్ ముందే అన్నదాత -సుఖీభవ తో రైతులకు వారి అకౌంట్లో నగదు జమ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికంగా పనులు పూర్తి చేస్తున్నారని హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు కృష్ణా జలాలను నీరు ప్రవహించి రాయలసీమ ను రతనాల సీమ చేశారు అని రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకి నీరు అందించి రైతు కళ్ళు లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు.కూటమి పార్టీల అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్నదాతకు అండగా ఉంటూ వ్యవసాయ రంగానికి మరియు సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసి వాటిని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని ది అని వెల్లడించారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సోదరుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా డబ్బులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం 1632 కోట్లు నిధులు రైతుల అకౌంట్లో వేసి వారికి అన్ని విధాలా ఆదుకుంది కూటమి ప్రభుత్వం అని యాగంటి వెల్లడించారు. ఢిల్లీలో యూరియా కొరత పేరు ఎత్తే దమ్ము లేక ఇక్కడ వీధి నాటకాలకు తెరలేపారు జగన్ రెడ్డి అని వెల్లడించారు. రాష్ట్రంలో రైతులు అందరూ వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి భయపడాల్సిన పనిలేదని యూరియా సరిపడాంతా నిల్వ ఉన్నాయని యాగంటి తెలియజేశారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా వస్తోందని అధికారులు చెబుతున్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఇప్పటికే సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల కేటాయింపు పై కేంద్రమంత్రి నడ్డాతో సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడారని తెలిపారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని కోరిన సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు కేంద్రమంత్రి నడ్డా అని వెల్లడించారు. కాబట్టి రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రతి ఒక్కరికి సరిపడాంత యూరియా, డిఏపి కట్టలు పుష్కలంగా ఉందని కావున రైతు సోదరులందరూ కూడా మీకు దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో మరియు సొసైటీ ఆఫీసులలో మరియు డిసిఎంఎస్ కేంద్రాలలో మందు కట్టలు అందుబాటులో ఉంటాయని యాగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, గోలి వెంకటేశ్వర్లు, ఎస్సీ నాయకుడు రమేష్, తిక్క కొండలు, దుర్భాగులు ప్రసాద్‌రావు, కృష్ణ, రఫీ, పాల్గొన్నారు.



## వైద్యశాలను పరిశీలించిన తహసిల్దార్, ఎంపీడీవో

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 9)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక వైద్యశాలను మంగళవారం తహసీల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత పరిశీలించి అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్, నాయకులు మండల మురళీమోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 02.09.25 మంగళవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## తర్లుపాడు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ పై వేటు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 9)**

తర్లుపాడు ఎంపీడీవో చక్రపాణి ప్రసాదును పబ్లిక్ సర్వీసెస్ జిల్లా అధికారుల వేటు వేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంటింజెంట్ వర్కర్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన నేపథ్యంలో చక్రపాణి ప్రసాద్ పై దర్యాప్తు జరిపి ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఎంపీడీవో పై పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. విచారణలో అధికారులు ఎంపీడీవో లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం నిజమేనని నిర్ధారించారు. ఎంపీడీవో పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాగతిస్తున్నారు. అంతేకాదు దళిత మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఎంపీడీవోను అరెస్టు చేసే వరకు ఉపక్రమించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు షాలెం రాజ్, నేదరపల్లి జయరాజ్ తెలిపారు.

# నిర్దిష్ట ధరలకు ఎరువులు, యూరియా అందించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**

రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులను, ముఖ్యంగా యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రైవేటు డీలర్లు కూడా నిబంధనల మేరకు పని చేస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు. జిల్లాలోని ఎరువుల డీలర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఊపందుకోవటం, ఎరువుల అవసరము - లభ్యత, షాపుల నిర్వహణ తీరు, ఉల్లంఘిస్తే ఎఫ్.సి.ఓ 1985 చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై డీలర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియాకు కొరత లేదని ఈ సందర్భంగా కలెక్టర్ పునరుద్ఘాటించారు. అవసరం మేరకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో 70 శాతాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా, మిగిలిన 30 శాతాన్ని ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు డీలర్లు కూడా రైతులలో ఎలాంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా ఎరువులను విక్రయించాలని ఆమె చెప్పారు. షాపులకు ఎరువులు చేరినప్పటి నుంచి వాటిని రైతులకు విక్రయించే వరకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల లభ్యతకు సంబంధించిన (తరువాయి 4లో...)

# పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు బాలినేని ప్రణీత్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు బ్యూరో ప్రకాశం, సెప్టంబర్ 9)**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు జనసేన యువ నాయకులు, మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బాలినేని ప్రణీత్‌రెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. జనసేన పార్టీ సభ్యత్వం పొంది రోడ్డు ప్రమాదంలో మృతి



చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద భీమా చెక్కును అందజేశారు. జిల్లాలోని మార్టూరు, సింగరాయకొండ, టంగుటూరు, మార్కాపురం, కందుకూరు, సంతమాగులూరు మండలాల్లో ని 6గురు జనసేన సభ్యత్వం కల్గిన వారికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.30 లక్షల ప్రమాద భీమా చెక్కులను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి చెక్కులను ఆయా ప్రాంతాల్లోని జనసేన ఇన్‌ఛార్జిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము జనసేన పార్టీలో చేరి తక్కువ కాలం అయినప్పటికీ తమ పై ఎంతో నమ్మకంతో తమకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పార్టీలో సభ్యత్వం తీసుకుంటే ఆ కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందో నేడు కళ్ళారా చూశానన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబానికి రూ.5 లక్షల భీమా నగదు అందజేస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి కుటుంబ పెద్దను తిరిగి ఇవ్వలేము కాని ఆ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు ఈ నగదు కొంత దోహదపడతుందన్నారు. సభ్యత్వం ఎంతో ముఖ్యమో తనకు ఇప్పుడు అర్థం అవుతుందన్నారు. జనసేన కార్యకర్తలు, నాయకులు తమకు సహకారం అందిస్తే త్వరలో జరగబోయే జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో అధికంగా తమ జిల్లా నుంచి చేసి పార్టీకి అందజేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.



# వైసీపీ రాజకీయ స్వార్థంతోనే కొన్ని గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో కలిపారు

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)**

వైసీపీ రాజకీయ స్వార్థంతోనే కొన్ని గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో కలిపారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి మండలంలోని కంబాలపాడు, మాదిరెడ్డిపాలెంలో మంగళవారం జరిగిన గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాజకీయ స్వార్థంతో పొదిలి నగర పంచాయతీలో కంబాలపాడు, మాదాలవారిపాలెం, నందిపాలెం పంచాయతీలను పొదిలి నగర పంచాయతీలో విలీనం చేయటం జరిగిందన్నారు. దీని వల్ల ఆయా గ్రామాల్లో కనీసం ఉపాధి హామీ పనులు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ మూడు గ్రామాల్లో రైతులు అధికంగా ఉన్నారని దీనివల్ల ఉపాధి పనులు ఆగటంతో ప్రజలకు కనీస భుక్తి లేకుండా పోయిందన్నారు. అప్పటి స్వార్థ వైసిపి నాయకులు, పాలకులు రాజకీయ స్వార్థంతో ఈ మూడు గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో విలీనం ద్వారా మార్కాపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, మట్టి రోడ్లు, ఉపాధి హామీ పనులు జరుగుతుంటే వైసిపి స్వార్థ రాజకీయాల కోసం ఈ గ్రామాలను బలి చేశారన్నారు. కానీ తాము అప్పట్లో కోర్టులో పిటీషన్ వేయించి స్టే తెచ్చామని అన్నారు. తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి ఈ మూడు గ్రామాలపై చర్చించానని, దాంతో ఇప్పుడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. త్వరలోనే ఈ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కచ్చితంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభన్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాష, దోర్నాల అంజిరెడ్డి, ప్రజలు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# 11న బాపట్ల పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 9)**

ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలంలోని నగరవనంలో ప్రత్యేక కార్యక్రమం జరగనుందన్నారు. అంతరించి పోతున్న తాటి మొక్కలను సంరక్షించాలనే సదుదేశంతో నగరవనానికి వచ్చే మార్గంలో పవన్ కళ్యాణ్ తాటి మొక్కను నాటనున్నారు. అనంతరం 4



# నిర్దిష్ట ధరలకు ఎరువులు, యూరియా అందించడమే లక్ష్యం

వివరాలను ఎప్పటికప్పుడు ఐ.ఎఫ్.ఎం.ఎస్. సైట్ లో నమోదు చేస్తూ ఉండాలని, ఇదే విషయాన్ని వాటి ధరలతో సహా రైతులకు తెలిసేలా షాపుల ముందు కూడా డిస్ప్లే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చట్టప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ఎరువుల షాపులను తనిఖీ చేసేందుకు రెవిన్యూ, పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను కాలానుగుణంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. యూరియా విక్రయాలతో నానో యూరియా విక్రయాలకు ముడి పెట్టవద్దని ఆయన చెప్పారు. రైతులకు ఆందోళన కలిగించే పరిణామమేదీ డీలర్ల వైపు నుంచి చోటు చేసుకోకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. డీలర్లకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తాము తీసుకువెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పారా లీగల్ వాలంటీర్‌గా అశోక్ బండి నియామకం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)

జిల్లా కోర్టులో-పారా లీగల్ వాలంటీర్ల జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. పొదిలి నుండి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ అశోక్ బండి నియమితులయ్యారు. వీరితో పాటుగా జీ బి షా, షేక్ రహిమాన్, షేక్ షఫీ, షేక్ యునస్, పి. సతీష్ లు నియమించబడ్డారు. జడ్జి ఇబ్రహీం షరీఫ్ వాలంటీర్ల విధి విధానాల గురించి వివరించారు. ఏ సేవకైనా సలహా దారులుగా వ్యవహరించాలని, మండల న్యాయ సలహాతో బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం సేవలు అందేలా సేవలు అందించాలని తెలిపారు. జిల్లా నుండి మొత్తం 50 మంది లీగల్ వాలంటీర్‌లు హాజరయ్యారు.

## యూరియా వాడకం వలన పంటల్లో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన

### మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 9)

మండలంలోని ఆత్మకూరు, ఉలవపాడు గ్రామాల్లో రైతులు అధికంగా యూరియా వాడకం తగ్గించాలని , దాని వలన పంటలలో కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ మాట్లాడుతూ యూరియా ను అధికంగా వాడటం వలన నేలలో ఆమ్ల గుణం పెరిగి నేల సారవంతం కోల్పోయి భాస్వరం మరియు పొటాష్ లభ్యత తగ్గుతుంది అని అధిక యూరియా వలన పంటలలో పచ్చదనం, పెరుగుదల ఎక్కువగా ఉండి పుష్పించుట ఆలస్యం జరిగి ఉత్పత్తి లో నాణ్యత క్షీణిస్తుంది, యూరియా ఎక్కువ వాడిన పంటలలో తెగుళ్లు మరియు వ్యాధుల ఉధృతి ఎక్కువగా ఉంటుందని అలాగే పంట వ్యవధి పెరిగినందు వల్ల సాగు ఖర్చులు పెరుగుతాయని రైతులకు తెలియజేశారు, అందరూ ప్రధాన పంటకి ముందు పచ్చి రొట్ట పంట లను సాగు చేయాలని, ఏపీసీఎన్ఎఫ్ వారు కూడా 25 రకాల విత్తనాలు కలిగిన పీఎండీఎస్ బహు ధాన్యాల కిట్ 6 కేజీల కిట్ ను 500 రూపాయలకు అందిస్తున్నారు కావున రైతులు వినియోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్, వీఏఏలు అజయ్, సాజిద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ రాజకీయ స్వార్థంతోనే కొన్ని గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో కలిపారు





## 11న బాపట్ల పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

నగరవనంలో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందికి నివాళులు అర్పించనున్నారన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులతోనూ ఆయన సమావేశం కానున్నారు. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ద్వారా బాపట్లకు రానున్నారని చెప్పారు. పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షిస్తారన్నారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అనంతపురంలో ఈ నెల 10వ తేదీన జరగనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు.



## పంచాయితీ ఎన్నికలు ప్రభుత్వం సకాలంలో నిర్వహించాలి

### రిజర్వేషన్ల ప్రక్రియకు సిద్ధం కావాలి
### ఎన్నికల సంఘానికి ప్రభుత్వం సహకరించాలి
### సర్పంచుల సంఘం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)

రాష్ట్రంలో కొన్ని నెలల్లో ముగియనున్న పంచాయతీ పాలకవర్గ పదవీ కాలంను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చిత్తశుద్ధితో నిర్వహించాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నాలుగుతో ముగియనున్న పంచాయతీల పదవీకాలం లోపుగా బీసీ రిజర్వేషన్లు విషయంలో ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రిజర్వేషన్లు సాకుతో ఎన్నికలు వాయిదాకు ప్రభుత్వం ముందుకు సాగితే తగు మూల్యం చెల్లించవలసి వస్తుందన్నారు. జనవరి నాటికి బీసీ జనగణన జరిపి తెలంగాణా తరహాలే బీసీ రిజర్వేషన్లు పెంపుతో స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం కావాలని అన్నారు. ఇప్పటికే ఎన్నికల సంఘం తన విధులలో భాగంగా ఎన్నికల ప్రక్రియకు సిద్ధం గా ఉన్నట్లు వెల్లడించిందని, ప్రభుత్వ సహకారం కోరిన నేపథ్యంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నికలను నిర్వహించి స్థానిక స్వపరిపాలనకు సహకరించాలని వీర భద్రాచారి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నాయకులు రాఘవరెడ్డి, మన్నం శ్రీనివాస్, ఎం వసంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పొలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)

మండలంలోని పాములపాడు, ఈగలపాడు గ్రామాలలో మంగళవారం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండలవ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంటలో కలుపు విషయంలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రైతు సేవకేంద్రాల పరిధి లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు యూరియా వాడకం పై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం జరుతున్న కొన్ని గ్రామాల అయిన ఈగలపాడు, పాములపాడు పొదిలి శ్రీనివాసులు, మల్లవరం గ్రామానికి తహసీల్దార్ కృష్ణారెడ్డి తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామలకు శోభన్ బాబు పర్య వేక్షణ చేసి వారు కూడా రైతులకు యూరియా వాడకం పై సూచనలు చేసారు. యూరియా ఔట్ రిచ్ కార్యక్రమం భాగంగా రసాయనకి ఎరువులు వాడకం తగ్గిద్దాం నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందాం. దీనిలోని భాగంగా యూరియాను పరిమితికి మించి ఒక్కొక్క పంటకు ఎకరానికి నాలుగు, ఐదు బస్తాలు వాడుట విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వేసి సారవంతమైన భూమిని సాగుకు పనికి రాకుండా పోవుట మరియు పర్యావరణం నాశనం చేయడం సాగు ఖర్చులు అధిక భాగం ఎరువులకు హెచ్చించి తలకు మించిన ఆర్థిక భారం మోయుట పంటకు అవసరమైనా యూరియా మోతాదు లో సగ భాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలి భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని వారు తెలియజేశారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను అలాగే జీవన ఎరువులన వాడుట అలాగే శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు చూసిన పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు. ఎరువులకు పెట్టె ఖర్చులను తగ్గించి నికర ఆదాయం పెంచుకోవాలని పై అధికారులు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు సాగు కూడా ఈ సంవత్సరం ప్రభుత్వం నిషేధంచడం జరిగిందని ఆ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్య కూడదని ముందు జాగ్రత్తగా వారు పొగాకు రైతులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఒంగోలులో అత్యాధునిక ఈసీఎంవో చికిత్సతో యువకుడి ప్రాణం కాపాడిన వైద్య బృందం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**

ఆస్టర్ రమేష్ హాస్పిటల్, ఒంగోలు నందు అత్యంత అధునాతనమైన ఈసీఎంవో చికిత్సను విజయవంతంగా అందించి, 27 ఏళ్ల గిద్దలూరు యువకుడి ప్రాణాలను కాపాడారు. ఈ యువకుడు హఠాత్తుగా తీవ్ర ఆయాసం, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకురాగా, ఎమర్జెన్సీ వార్డులో కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యాడు. వైద్య బృందం తక్షణమే క్లిష్టమైన చికిత్స అందించి ప్రాణహానిని నివారించింది. ప్రాథమిక పరీక్షల్లో యువకుడికి అరుదైన పల్మనరీ ఎంబాలిజం (ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఊపిరితిత్తులు , కిడ్నీల పనితీరు పూర్తిగా స్తంభించడంతో, అత్యంత అధునాతనమైన ఈసీఎంవో చికిత్సను అందించారు. ఈ చికిత్స సాధారణంగా భారతదేశంలో కొన్ని పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. పది రోజుల ఈసీఎంవో చికిత్స తర్వాత రోగి పరిస్థితి మెరుగై, ప్రాణాపాయ స్థితి నుండి పూర్తి ఆరోగ్యవంతుడిగా కోలుకుని, ఆగస్టు 23, 2025న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వంశీకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక చికిత్సలు గతంలో పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుందని ప్రకాశం జిల్లా స్థాయిలో ఈ సౌకర్యాన్ని మొదటిసారిగా అందించడం మా వైద్య బృందానికి గర్వకారణమన్నారు. వివిధ స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్యులు సమన్వయంతో కృషి చేసి ఈ విజయాన్ని సాధించారని తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ ఈసీఎంవో వంటి అత్యాధునిక చికిత్సను ప్రకాశం జిల్లా స్థాయిలో అందించడం మా వైద్య బృందం యొక్క అంకితభావం మరియు నైపుణ్యానికి నిదర్శనం. రోగులకు సౌకర్యవంతమైన, 24/7 అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించడం మా లక్ష్యం. ఈ చికిత్స విజయం ప్రకాశం జిల్లా వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని రోగి కుటుంబ సభ్యుల నమ్మకం, మా సిబ్బంది సమర్థతకు సాక్ష్యంగా ఉంటుందని



ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో 260 పడకలతో అన్ని స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులను అందుబాటులో ఉంచామని త్వరలోనే ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమేష్ పోతినేని మాట్లాడుతూ మా వైద్య బృందం అసాధారణ నైపుణ్యం, అంకితభావం, సమన్వయంతో ఈసీఎంవో వంటి అత్యాధునిక చికిత్సను విజయవంతంగా అందించింది. అత్యాధునిక సాంకేతికత మరియు అధునాతన వైద్య పరికరాల లభ్యత, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండటంతో ఈ విజయం సాధ్యమైంది. ఈ సౌకర్యాలను ప్రకాశం జిల్లా స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం మాకు గర్వకారణం. భవిష్యత్తులోనూ ఇలాంటి అధునాతన వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి మేము కట్టుబడి ఉన్నామని రోగి కుటుంబ సభ్యుల నమ్మకం వల్లే ఈ విజయం సాధ్యమైందని. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం వంశీకృష్ణ, గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ పి జె సందీప్, డాక్టర్ ఎస్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ జహంగీర్ సుల్తాన్, ఎమర్జెన్సీ ఫిజీషియన్స్‌తో కూడిన క్రిటికల్ కేర్ వైద్య బృందాన్ని అభినందించారు.

# బాలినేని ప్రణీత్ రెడ్డిని సన్మానించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక

## కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 9)**

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబానికి పార్టీ తరఫున మంజూరైన బీమా సొమ్మును అందించడానికి మార్కాపురానికి వచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డిని జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఒకరికి ఒకరు సహకరించుకుని సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని గుంటకను బాలినేని ప్రణీత్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం ఎన్ రెడ్డి, బాలకృష్ణ, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలాంటి వాడు గోపీనాథ్ చౌదరి

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్నిక పై పలువురి హర్షం



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 9)**

మండలంలోని సీతా నాగులవరం గ్రామానికి చెందిన పు చ్చ నూతల గోపీనాథ్ చౌదరి కమ్మ వర్గానికి చెందినవాడు,యువకుడు,ఉత్సాహవంతుడు పార్టీ విషయాలపై ప్రశ్నించే తత్వం ఇలాంటి మంచి లక్షణాలుఅతనిలోఉండడంతో, మండలంలో టిడిపిపార్టీకి పట్టుకొమ్మలా ఉంటూ పార్టీ ఔన్నత్యానికి అనేక కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేయడంతో మంచి గుర్తింపు లభించింది. దీంతో యూత్ఫా లోయింగ్ ఎక్కువ ఉండటం, గ్రామ ప్రజలతో ఎక్కువగా సన్నిహితంగా ఉండడంతో ఆయన ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ తరపున గ్రామ సర్పంచ్‌గా తిరుమలయ్యను గెలిపించుకోవడం జరిగింది. గోపీనాథ్ చౌదరి కూడా ఎంపీటీసీగా పోటీ చేసి మంచి మెజారిటీతో గెలవడం జరిగింది. ఆయన పదవీకాలంలో సర్పంచ్ పాటు ఎంపీటీసీ గోపీనాథ్ చౌదరి కూడా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని లబ్ధిదారులకు అందజేయడంతో మండల స్థాయిలో యువనాయకుడిగా మంచి గుర్తింపు పొందాడు. దీంతో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా దోహదపడటం ఆయన యొక్క ముఖ్య ఉద్దేశం. ఇలా ఆయనలో ఉన్నటు వంటి మంచి క్వాలిటీస్‌ను గమనించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పి గోపీనాథ్ చౌదరిని ఎంపిక చేయడం జరిగింది. దీంతో పలువురు ఆయనను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా గోపీనాథ్ చౌదరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి, టిడిపి నాయకుల బృందానికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పదవి అనేది కేవలం అలంకార ప్రాయమైనదన్నారు. పదవి అనేది బాధ్యతగా భావించి భవిష్యత్తులో కమ్మ కులానికి చెందిన వారందరూ టిడిపి పార్టీ బలోపేతానికి ఉపయోగపడే విధంగా తనవంతు కృషి చేస్తానని అన్నారు. ముందుగా ఆయనతో పాటు అభిమానులందరూ కలిసి ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి తన తండ్రి స్వర్గీయ వెంకటస్వామి పార్టీకి ఎన లేని సేవలు అందించారన్నారు. వారసత్వంగా పార్టీ నాయకులు తనను గుర్తించి తనకు డైరెక్టర్ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# 14 రకాల నిత్యవసర సరుకులను ప్రజలకు అందించాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**

నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టి, 14 రకాల సరుకులను చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎల్బీజీ భవన్ లో మంగళ వారం జిల్లా అధ్యక్షురాలు ఎస్.డి.షర్మిల అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెరుగుతుంటే పాలకులు గుడ్లుఅప్పగించి చూస్తుండటం విచారకరమని అన్నారు. ధరల నియంత్రణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు ప్రజలకు సరఫరా చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఆరు నెలలుగా రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారని, కందిపప్పు, నూనెల వూసే లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో కందిపప్పు, నూనెలు, నిత్యవసర వస్తువులు అన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే



అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వాహనాల ద్వారా నిత్యవసర సరుకులు సరఫరా చేసేవారనీ, ఈ ప్రభుత్వం దాన్ని రద్దు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బియ్యం అక్రమ మార్గాన్ని అరికట్టేందుకే వాహనాలు రద్దు చేశామనడం సమంజసంగా లేదని అన్నారు. రేషన్ షాపులు ఉన్న కాలంలోను, వాహనాలు నడిచిన కాలంలోను, నేడు కూడా రేషన్ బియ్యం అక్రమార్గం పడుతున్నాయని అన్నారు. అక్రమాన్ని అరికట్టాలంటే ప్రజలు తినగలిగే సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా అందించాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా తినడానికి వీలైన నాణ్యమైన బియ్యం ఇస్తే అక్రమాలు క్రమంగా ఆగిపోతాయని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ చార్జీలు, ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదన్నారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరల వల్ల ప్రతి సామాన్య కుటుంబం అప్పుల పాలవుతున్నాయనీ, మైక్రో ఫైనాన్స్ సంస్థలకు అధిక వడ్డీలు కడుతూ అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధరల వల్ల సామాన్య ప్రజానీకం పౌష్టికాహారాన్ని తినలేక పోతున్నారని, ఫలితంగా మహిళలు, చిన్నారులు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. వీటికి తోడు ప్రభుత్వాలు ఎగుమతి దిగుమతుల్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ధరల పెరుగుదలకు అవి మరింత ఆజ్యం పోస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాల్లోకి రావాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకురాళ్ళు జి ఆదిలక్ష్మి, బి రాజ్యాలక్ష్మి, కె లక్ష్మీ ప్రసన్న, కే రాజేశ్వరి, ఎస్ కే షమీల, ఏ విశ్రాంత, డి నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ సిస్టమ్స్ అంశంలో అతిథి ఉపన్యాసం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో "హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ సిస్టమ్స్ లో స్విచ్చింగ్ మరియు లైట్నింగ్ సర్జ్‌ల నివారణ" అనే అంశంపై మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ ట్రాన్స్‌కో పొదిలి, విజయవాడ జోన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ వ్యవస్థల్లో స్విచ్చింగ్, మెరుపు సర్జ్‌ల కారణాలు, వాటి ప్రభావాలు, నివారణ పద్ధతులు, ప్రాక్టికల్ సొల్యూషన్స్ గురించి వివరించారు. ఇలాంటి అతిథి ఉపన్యాసల వల్ల విద్యార్థులకు అకడమిక్స్ తో పాటుగా ఇండస్ట్రియల్ నాలెడ్జ్ వస్తుందని విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ మౌలి చంద్ర పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీ, విలువలు కలిగిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు నాయుడు

## ప్రజా ఆశీర్వాదం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు పై వైసీపీ కుట్రలు, కుతంత్రాలు ఎప్పటికీ చెల్లవు

## రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 9)**

నీతి నిజాయితీ, విలువలు కలిగిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబు నాయుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నీతి నిజాయితీ, విలువలు కలిగిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలాంటి నేతని సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది చీకటి రోజు, వైసీపీ పతనానికి నాంది పలికిన రోజు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ దేశ విదేశాల్లోని తెలుగు వారు సైతం ఆయనకి అండగా నిలబడి ఆందోళనలు చేశారన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి జైల్లో పెట్టినా ప్రజలు ఆయన్ని కడిగిన ముత్యంలా సీఎం సీటులో కూర్చోబెట్టారన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు పై వైసీపీ కుట్రలు, కుతంత్రాలు ఎప్పటికీ చెల్లవని మంత్రి స్వామి అన్నారు.

# డ్వామా ఏపీడీకి సన్మానం



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 9)**

అద్దంకి మండల పరిషత్ పరిపాలనాధికారిగా పనిచేస్తున్న బి సింగయ్య పదోన్నతిపై డ్వామా ఏపీడిగా బదిలీపై వెళ్తుండటంతో మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెదేపా నేతలు కుంకుపాడు సర్పంచ్ గాలం శ్రీను, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బ్రహ్మానందం,జ్యోతి రామారావు తదితరులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు కన్నీళ్లు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 9)**

కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు కన్నీళ్ళే మిగులుతున్నాయని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జునరెడ్డి లు అన్నారు. మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్నదాతకు అండ గా వైఎస్ఆర్సిపి పోరు కార్యక్రమంలో పాల్గొని రైతుల తరఫున సబ్ కలెక్టర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సర వందర కావస్తోందని ఇంతవరకు వెలిగొండ ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదన్నారు. కనీసం 100 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పొగాకు, మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. వారు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు కొనాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వల్లే ఇలా జరుగుతుందన్నారు. గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు అందించడం జరిగిందన్నారు. పంట నష్టపరిహారాన్ని కూడా రైతులకు అప్పటికప్పుడే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అటు విత్తనాల కొరత, ఇటు ఎరువుల కొరత వేధిస్తోందన్నారు. ఇదే సమయంలో పంటల బీమా కూడా అధిక భారమైందన్నారు. ప్రభుత్వమే రైతుల తరఫున బీమా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి చలమారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఏలూరి వెంకటనారాయణరెడ్డి, కన్వీనర్ ముసలారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, గంట రమణారెడ్డి, మార్కాపురం మండల కన్వీనర్ చెంచు, రాష్ట్ర మైనార్టీ నాయకులు షంషీర్ అలీ బేగ్, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు చెందిన ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.





# కందుకూరులో ఆవిర్భావ సంబరాలు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ వేడుకలు ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణంలో రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క ఆర్యవైశ్య జర్నలిస్టు ఇబ్బందులు పడకూడదని సంకల్పంతో ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ, సేవా సంఘాన్ని కలంకౌంటర్ దినపత్రిక అధినేత సిహెచ్ రవికుమార్ మంచి ఆలోచనతో ఏర్పాటు చేశారని అన్నారు. ఒక సామాన్య జర్నలిస్టు మదిలో నుంచి వచ్చిన ఆలోచనలతో రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్య పెద్దల ఆశీస్సులతో పెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పాదాలు చెంత ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘాన్ని ఏర్పాటు చేయడం పేద ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఎంతో మంచి జరుగుతుందని అన్నారు. తనను రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించినందుకు రవికుమార్‌కి , కో కన్వీనర్లుకు డాక్టర్ కేశవరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జర్నలిస్టులు వంశి, కొత్త రత్తయ్య, ఆర్యవైశ్య నాయకులు కోట కిషోర్ బాబు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, మానవత ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, వాసవి సేవాదళ్ కోశాధికారి ఇన్నమూరి శ్రీను, వాసవి క్లబ్ ఆర్సి కోట వెంకటేశ్వర్లు, అనుమాలిశెట్టి శ్రీకాంత్, గోనుగుంట చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ స్మశాన స్థలాన్ని కబ్జా నుంచి కాపాడండి

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

### ఎస్సీల స్మశాన స్థలాన్ని ఆక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)**

లింగసముద్రం మండలం మాలకొండరాయుని పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ స్మశాన స్థలాన్ని ఆక్రమించిన ఒంటెల శ్రీనుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముక్తేశ్వరం ఎస్సీ కాలనీ వాసులు మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ హిమవంశి లింగసముద్రం మండలం తాసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి ముక్తేశ్వరం గ్రామాన్ని సందర్శించి స్మశాన స్థలాన్ని సర్వే చేయించి వారంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ హిమవంశీని కలిసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , గౌడపేరు రత్నం , ఏసోబు , బాలయ్య , సామ్యేలు , కోటేసు , డొక్కా ఆదాము, గౌడపేరు మోషే , రజనీకాంత్, రమేష్, మల్లికార్జున, ప్రసాదు, కిరణ్, సాయికిరణ్, మోజెస్, కొర్నేల్, కొండయ్య, హర్ష, సురేష్, ఆనందరావు తదితరులు ఉన్నారు.

# మాతృ, శిశు మరణాలను నివారించేందుకు ప్రత్యక దృష్టి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**



మాతృ, శిశు మరణాలను నివారించడానికి ప్రతీఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎండిఆర్ సమావేశంలో ఏప్రిల్, మే, జూన్ మాసాలలో జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించారు. ఈ మూడు నెలల కాలంలో ఒక బాలింత మృతి చెందినట్లు అధికారులు వివరించగా, ఆ బాలింత మృతికి కారణాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యాధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఉన్న వసతులు, వైద్యుల గురించి ప్రశ్నించారు. బాలింత మృతిపై వైద్యారోగ్య శాఖ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి సమగ్ర నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులను ఆదేశించారు. మాతృ మరణాలను నివారించడానికి, స్త్రీ గర్భం దాల్చిన దగ్గరనుంచి, ప్రసవం వరకూ అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని, ప్రతీనెలా క్రమం తప్పకుండా పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులు, పోషక పదార్థాలు, తగిన సలహాలు సూచలను అందించాలని జిల్లా కలెక్టర్, వైద్యాదికారులను ఆదేశించారు. మరణం తరువాత చేసేది ఏమీ ఉండదని, సాధ్యమైనంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, ఆధునిక వైద్య సదుపాయాలు, తమ అనుభవం, వైద్య పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రాణాలను కాపాడాలని అన్నారు. తమ వల్ల కాదనిపిస్తే, వెంటనే నిర్ణయం తీసుకొని వీలైనంత త్వరగా పై ఆసుపత్రులకు పంపించాలని సూచించారు. అనంతరం జిల్లాలో 2024-25, 2025-26 లో జూలై వరకు జరిగిన గర్భాశయ శస్త్రచికిత్సలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిజిహెచ్ సుపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యాలరావు, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సంధ్యారాణి, డిఐఓ డాక్టర్ కమలశ్రీ, ఐసిడిఎస్ పి.డి సువర్ణ, పలువురు వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు,



# యూరియా వాడకం తగ్గించడంపై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 9)**

కొండపి మండలం పరిధిలోని పెద్ద కండ్లగుంట, జాళ్ళపాలెం గ్రామాలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం - యూరియా వాడకం తగ్గించుట మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షత వహించి కార్యక్రమం గురించి మాట్లాడుతూ రైతు సోదరులందరు మట్టి పరీక్షల నమూనాల ఆధారంగా ఎరువులు తగిన మోతాదులో వాడుకోవాలని సూచించారు. ఎరువులు ఎక్కువ మోతాదులో వాడటం మూలాన రైతుకి సాగు ఖర్చు పెరుగుతుంది. జీవన ఎరువులు వాడుకోవాలని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని, నేల తల్లి ఆరోగ్యం కాపాడుకుందాం అని సూచించారు.

**నేల ఆరోగ్యం పై ప్రభావం**

యూరియా అధికంగా వాడటం వల నెల ఆమ్లత్వం పెరిగి పీహెచ్ తగ్గుతుంది. నేల లోని పోషకాల అసమతుల్యత (నేల లోని ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుందని తెలియజేశారు. అధిక నత్రజని వాడకం వలన పంటలు పురుగులు మరియు తెగుళ్ళు బారిన పడతాయనీ అని సూచించారు. యూరియా నుండి 60% వరకు నత్రజని అవిరిఅయ్యిపోయి ,భూగర్భ జలాలు, నీటి కాలుష్యానికి దోహదం చేస్తుంది. అందువలన రైతులు విధిగా ఆచరించవలసిన పద్ధతులను ఈ క్రింది విధంగా తెలిపారు. పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగ భాగం యూరియా రూపం లో సగ భాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలన్నారు. భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలి, ద్రవరూపంలో ఉన్న నానో ఎరువులను, జీవన ఎరువులను వాడుకావలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దారు యస్ శ్రీనివాసరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిధిలో డిలర్స్ వద్ద యూరియా 102 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 18 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. కావున రైతు సోదరులందరూ ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. తమ సాగు చేసిన పంటలకి అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులను తీసుకొని వాడుకోవాలని, అనవసరంగా యూరియాను తీసుకొని ఇంటి దగ్గర నిల్వ చేసి కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టించరాదని రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ శ్రీనివాసరావు, ఏఈవో పి కుమార్, వీఏఏ షేక్ మహేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)**




జిల్లాలోని ఒంగోలు నగర కార్పొరేషన్‌తో పాటు అన్ని మునిసిపాలిటీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఐటీసీ సంస్థ వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కాన్సెప్ట్‌తో చొరవ తీసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల నిర్వహణ , సోర్స్ సెగ్రిగేషన్ కు సంబంధించి ఐటిసి, ఎజిఎస్ సంస్థల వారు ఒంగోలు నగరంతో పాటు కనిగిరి, మార్కాపురం మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోగా, ఈ విషయం పై మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు నగర కమీషనర్‌తో పాటు జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల కమీషనర్లతో, ఐటిసి, ఎజిఎస్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీసీ సంస్థ ప్రతినిధి సుధారాణి వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కాన్సెప్ట్ తో చేపట్టనున్న వ్యర్థాల నిర్వహణ , సోర్స్ సెగ్రిగేషన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెల్-బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం అన్నీ మునిసిపాలిటీల్లో అమలు చేస్తూ దానికి సంబంధించి సమగ్రంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటిసి, ఎజిఎస్ సంస్థల వారు వ్యర్థాల నిర్వహణ, సోర్స్ సెగ్రిగేషన్‌కు సంబంధించి రాష్ట్రంలో 30 మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోవడం జరిగిందని, జిల్లాలో ఇప్పటికే ఒంగోలు నగరంతో పాటు కనిగిరి, మార్కాపురం మునిసిపాలిటీలతో ఎంఓయు చేసుకోవడం జరిగిందని ఐటిసి ప్రతినిధి సత్య శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఒంగోలు మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, మెప్మా పిడి శ్రీహరి, ఎజిఎస్ సంస్థ ప్రతినిధి అశోక్, సార్డ్స్ ప్రతినిధి సునీల్ కుమార్, నాగేంద్ర, రాజశేఖర్, జిల్లా లోని అన్ని మునిసిపాలిటీల కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అరటి సాగు రైతులకు యూరియా వాడకం పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 9)





కంభం మండలం వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అరటి సాగు చేసే రైతులకు యూరియా వాడకం, లభ్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ వరి నాటే సమయంలో 30 కేజీలు యూరియా, నాటిన నెల రోజులకు 35 కేజీలు, తరవాత అంకురం దశలో 35 కేజీలు వేయాలన్నారు. అనంతరం నానో యూరియా కి సంబంధించి సమాచారం ఇచ్చారు. యూరియా కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలన్నారు. అరటి పంటలో ఒక్క మొక్కకు 400 గ్రా యూరియా మాత్రమే వేయాలి అని, అంటే ఒక్క ఎకరానికి అందాజుగా 10 బస్తాలు ఐదు దఫాలుగా వేయాలని తెలిపారు. కానీ రైతులు 12 బస్తాలు వేస్తున్నారు అని. విచక్షణా రహితంగా నత్రజని వాడడం వల్ల పూత రావడం ఆలస్యం అయ్యే అవకాశం ఉంది, చెట్టు పొడవుగా పెరిగి కాండం బలహీలంగా మారి గాలికి సులువుగా పడిపోయే అవకాశం ఉంది, చీడ పీడలు ఎక్కువగా ఆశిస్తయి. కాబట్టి తగిన మోతాదులో యూరియా వాడుకోవాలి అని రైతులకి తెలియచేయడం జరిగింది. పండ్ల పరిమాణం, నాణ్యత పెంచుటకు గెలల లోని ఆఖరి హస్తం విచ్చుకున్న 5 వ రోజు, 15 వ రోజున సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రా ఒక లీటర్ నీటిలో కలిపి గెలల పైన పిచికారిచేయాలని తెలిపారు. దీనితో పాటు బంచ్ కవర్ లు వాడడం వల్ల గెలలను తామర పురుగు ఆశించకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ బంచ్ కవర్లకు 25000/ హెక్టారుకు రాయితీ ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహమ్మద్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ భాషా, రైతులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ వరి నాటే సమయంలో 30 కేజీలు యూరియా, నాటిన నెల రోజులకు 35 కేజీలు, తరవాత అంకురం దశలో 35 కేజీలు వేయాలి అన్నారు. తర్వాత నానో యూరియా కి సంబంధించి సమాచారం ఇచ్చారు.

# సూరారెడ్డిపాలెం ఐఓసీ, బీపీసీ ట్యాంకర్ల డ్రైవర్స్, హెల్పర్స్ యూనియన్ సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)

సూరారెడ్డిపాలెం భారత్ పెట్రోలియం కంపెనీలో ఏఐటీయూసీ అనుబంధంగా ది సూరారెడ్డిపాలెం ఐఓసీ, బీపీసీ ట్యాంకర్ల డ్రైవర్స్ , హెల్పర్స్ యూనియన్ పేరుతో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యూనియన్ ఆవిర్భావం జరిగింది. యూనియన్ కి ప్రెసిడెంట్‌గా పివి సురేష్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం కోటేశ్వరరావు, కార్యదర్శిగా డి అబ్రహం, సహాయ కార్యదర్శిగా జి కొండలు, ఈ హరిబాబు, కోశాధికారిగా కె హరిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా 12 మందిని యూనియన్‌కి గౌరవ అధ్యక్షులుగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎస్టీ సర్దార్‌ని ఎన్నుకోవడం జరిగింది యూనియన్ ఆవిర్భావ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులకు యూనియన్ ఆవశ్యకత గురించి మాట్లాడారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్ డి సర్దార్ మాట్లాడుతూ జిల్లాలో 26 యూనియన్లు ఏఐటియు సి అనుబంధంతో నడుస్తున్నాయని కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యల పై, కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు నూతనంగా ఎన్నికైన యూనియన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేసిన బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఇమ్మడిశెట్టి కాశీనాథ్







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, సెప్టెంబర్ 9)

మార్కాపురం పట్టణం నందు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేసి అనంతరం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రమాద బీమాను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రమాదాల వలన కార్యకర్తల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారు తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర , రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు ఇంచార్జ్ కందుకూరి బాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ సాయి బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు పాపారావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు గోరంట్ల సాయి, మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం ఎన్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విద్యను విధిగా అభ్యసించాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)



ప్రతి ఒక్క బాలుడు లేదా బాలిక తప్పనిసరిగా ప్రైవేటు లేదా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తూ ఉండాలని విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ విద్యను విధిగా అభ్యసించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈరోజు మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్ అనే అంశం మీద జిల్లా అధికారుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ తమ పరిధిలో బాల్యవివాహాలు నిర్మూలనకు మరియు విద్యార్థిని విద్యార్థులకు సరి అయిన వైద్య సదుపాయాలు అందించడానికి మెరుగైన విద్యా సదుపాయం అందించడానికి ప్రయత్నించాలని అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి లక్ష్యాలలో భాగమైన బాలురకు న్యాయపరమైన సేవలు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాలురు కోసం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ వారు మెరుగైన బాల సమాజానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డి.డి లక్ష్మ నాయక్ కార్మిక శాఖ అధికారులు ఎలిజిబెత్, పవన్ కుమార్ వైద్యశాఖ అధికారులు, డాక్టర్ భగీరధి, సిడబ్ల్యుసి చైర్మన్ రామాంజనేయులు ఇతర జిల్లా అధికారులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు కట్టా శ్రీనివాసరావు, వాసాని అంకబాబు, పీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో గ్రీన్ బెల్ట్ పనులను పరిశీలించిన కమిషనర్ కె వెంకటేశ్వరరావు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)

ఒంగోలు నగరంలోని అభివృద్ధిలో భాగంగా 15వ డివిజన్ రాంనగర్‌లో జరుగుతున్న గ్రీన్ బెల్ట్, పారిశుద్ధ్యం పనులను మంగళవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పరిశీలించారు. పార్కుల్లో జరుగుతున్న పనులను పరిశీలించి కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. కమిషనర్ వెంట మున్సిపల్ ఎంఈ ఐసయ్య, కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, 15వ డివిజన్ టిడిపి అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కందుకూరులో కదం తొక్కిన రైతు పోరు బాట








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 9)

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు అండగా సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం ముద్దు నిద్రపోతుంది ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లడానికి వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతుల సంక్షోభం ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గాని వ్యవసాయ మంత్రి గా అచ్చం నాయుడు గాని ఏమాత్రం చీమకుట్టినట్టైనా లేదు . రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చం నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగించేందుకు అర్హుడేనా? రైతుల ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తు రావడం దౌర్భాగ్యం. చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి కష్టాలు వారి పట్ల మానవత్వం చూపించాల్సింది పోయి.. ఇంకా అవమానపరచడం దారుణం. రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధిక భాగం ప్రైవేటుకు మళ్ళించడం వల్లే ఈ సమస్య వచ్చిందని అచ్చం నాయుడే స్వయంగా చెప్పాడు. సహజంగా రాష్ట్రాన్ని కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వము ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50% ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా పిఎసిఎస్ లు, ఏపీవోల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటు కేటాయించిన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరుగుతుంది. మరి అలా కాకుండా మార్క్ ఫెడ్ ఇవ్వాల్సిన 50% ఎరువులను తగ్గించి ప్రైవేటు కేటాయించడం అత్యంత దుర్మార్గం. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే రైతులకు ఎందుకు దొరకడం లేదు అన్నారు. సాగు విస్తీర్ణం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు ఎరువుల లభ్యత ఎందుకు లేదు. ఈ విషయాలు చూస్తుంటే ఎరువులను బ్లాక్ తరలించి సొమ్ము చేసుకున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో పెట్టిన గ్రామ వార్డు సచివాలయాలు ఆర్బికేల సిబ్బంది ప్రతి గ్రామాలలోనూ ఉన్నారు కదా వారి సేవలను ఎందుకు వాడుకోలేదు. గతంలో మేము చేసినట్టుగా ఆర్బికేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బికేల వ్యవస్థను నాశనం చేశారు ఉచిత పంటల బీమాకు పాతర వేశారు.ఏ సీజన్లో పంట నష్టం వస్తే అదే సీజన్లో ముగిసే లోపు ఇచ్చే ఇన్ పుట్ సబ్సిడీ మరుసటి సీజన్ లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ (నష్ట పరిహారం) ను అందించే పద్ధతిని ధ్వంసం చేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని ఎత్తివేశారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువులను కొరత లేకుండా చూడాలి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నలుమూలల నుండి రైతులు, నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ముగ్గురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషయం







(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 9)
కంభం పట్టణంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో నలుగురికి గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా ఒక్కరికి తీవ్రగాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలు అయిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కంభం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మార్కాపురం కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు..

## నానో ఎరువులను అలవాటు చేసుకుందాం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 9)
స్థానిక గ్రామ సచివాలయంలో మంగళవారం వ్యవసాయ అధికారి వడ్డే రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి నిర్మల కుమారి మాట్లాడుతూ యూరియాను పరిమితికి మించి వాడినట్లయితే పర్యావరణాన్ని నాశనం చేస్తుందని అలాగే సారవంతమైన భూమి పనికిరాకుండా పోతుందని రసాయనిక ఎరువలను వాడకం తగ్గించి నానో ఎరువులకు అలవాటు పడాలని రైతులకు సూచించారు. ఏవో రాము మాట్లాడుతూ 2025%-%26 రబీ సీజన్ కు నల్ల బార్లీ పొగాకు నిషేధించారని రైతులు వాటిని వేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో సుజాత, పశువైద్యాధికారి శివరామకృష్ణ నాయకులు మండవ మురళీమోహన్ , మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# యూరియా కొరత వైకాపా తప్పుడు ప్రచారం సృష్టి మాత్రమే

### గతానికి కంటే అధికంగా రైతులకు అందుబాటులో నిల్వలు
### కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే జగన్ కుట్రలు
### జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 9)
రాష్ట్రంలో, వినుకొండ నియోజకవర్గంలో యూరియా కొరత కేవలం వైకాపా కుట్ర మాత్రమే అని మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం ఉన్న గతానికి మించిన రీతిలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినా కేవలం కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో విషప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పట్టుకుని వినుకొండలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు మొసలికన్నీళ్లతో రాజకీయం చేస్తున్నారన్నారు. ఇకనైనా రైతులు వాస్తవాలు గమనించాలంటూ గణాంకాలతో సహా యూరియా వివరాలు వెల్లడించారు మక్కెన. మంగళవార%శీ% ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ బొల్లా, వైకాపా నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు. వైసీపీ పాలనలో 2022-23 ఖరీఫ్ సీజన్ లో పల్నాడు జిల్లాకు 1761 మెట్రిక్ టన్నులు అంటే 3,90,800 పైచిలుకు బస్తాలు, 2023-24లో 4,76,00 బస్తాలు మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25లో 5.30 లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని, 2025-26కి గాను ఇప్పటివరకు 6.73 లక్షల బస్తాలు పల్నాడు జిల్లాలో సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో 75 వేల బస్తాల యూరియా రావడానికి సిద్ధంగా ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వైకాపా వాళ్ల ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకో అర్థం కావడం లేదు. మాజీ ఎమ్మెల్యే బొల్లా శావల్యాపురం మండలానికి 20 టన్నులే ఇచ్చారని మాట్లాడుతున్నారని, కానీ అక్కడికి ఇప్పటివరకు 272 టన్నులు అంటే 6 వేల బస్తాలు ఇవ్వడం జరిగిందన్నారు. బొల్లా స్వగ్రామం వేల్పూరుకు 2900 బస్తాలు ఇచ్చామన్నారు. ఆయన సొంతూరులో ఎన్ని బస్తాల యూరియా ఇచ్చారో తెలుసుకోకుండా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బొల్లా స్వగ్రామానికి 130 టన్నులు ఇచ్చామని, ప్రతి రైతు పేరు, ఫోన్ నెంబర్ నమోదై ఉందని, కావాలంటే ఎవరైనా వచ్చి పరిశీలన చేసుకోవచ్చని పేర్కొన్నారు. సొసైటీల ద్వారా పంపిణీ చేస్తున్నారని, ఎక్కడా అలజడులు లేవన్నారు. ఎక్కడా పైసా అవినీతికి, బ్లాక్ మార్కెట్‌కు ఆస్కా రం లేకుండా యూరియా పంపిణీ జరుగుతోందన్న మక్కెన వాళ్ల ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపాలని సవాల్ విసిరారు. తెల్లారిలేస్తే లోకేష్, పవన్, చంద్రబాబు, రెడ్‌బుక్ రాజ్యాంగం అన్న గావుకేకలు మాని వాస్తవంలోకి వస్తే వైకాపా వాళ్లకు కూడా అన్నీ అర్థమవుతాయని హితవు పలికారు. రైతుల సంక్షేమం, పథకాలు, రాయితీలపై వైకాపా అయిదేళ్లు, కూటమి 14 నెలల పాల నపై ఎప్పుడూ చర్చకు సిద్ధంగా ఉంటామన్నారు. తెల్లబర్లీ, నల్లబర్లీ, మిర్చి, మామిడి, కందులు, మొక్కజొన్నలు ఇలా అనేక పంటల్ని ప్రభుత్వమే మద్దతుధరలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇటీవల చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో ఆగస్ట్ నెలలోనే నాగార్జున సాగర్ నిండిందని, అందుకు తగినట్లే ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ సకాలంలో అందుబాటులో ఉంచిందన్నారు. ఈ వాస్తవాల్ని కప్పిపుచ్చి, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అయిన విషయం జీర్ణించు కోలేక కడుపుమంటతో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని ప్రతిఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శావల్యాపురం సొసైటీ ఛైర్మన్ గడిపూడి విశ్వనాథం, సొసైటీ ఛైర్మన్ పెసల వెంకటనారాయణ, బొల్లాపల్లి మండలం పార్టీ అధ్యక్షులు హనుమాన్ నాయక్, వినుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కె శ్రీనివాసులు, నరేంద్ర పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 9)
అధిక రసాయనిక ఎరువుల వాడకం మరియు వాటి దుష్ప్రభావాలపై హనుమంతునిపాడు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో రైతులకు మంగళవారం నాడు అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అయిన మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి మంచికంటి రంగ సుబ్బరాయుడు, తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా, వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది తో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకుంటూ వీలైనంతవరకు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులతో భర్తీ చేయాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వలన పంటలలో చీడపీడల ఉధృతి పెరిగి, దిగుబడులు తగ్గి రైతులు నష్టపోతున్నారన్నారు. సాధారణ యూరియాకి బదులుగా నానో యూరియా వాడుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు కంగారు పడి ముందస్తుగా ఎరువులను కొనుగోలు చేయవద్దు అని సూచించారు. అలాగే ఈ సంవత్సరం నల్ల బర్లి పొగాకు ఎట్టి పరిస్థితులలో కూడా సాగు చేయకూడదు అని తెలియజేశారు. ప్రైవేటు కంపెనీల నుండి ఖచ్చితమైన అగ్రిమెంట్ ఉంటేనే రైతులు తెల్ల బర్లీ పొగాకు సాగు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఈ విషయాలను రైతులు తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ గ్రామస్థాయి సమావేశాలలో పలు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

### రైతులకు న్యాయం జరిగేంతవరకు అండగా వైసీపీ
### నిరసన కార్యక్రమంలో చుండూరి రవిబాబు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)
రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టి పూర్తిస్థాయిలో సబ్సిడీపై రైతులకు యూరియా, డీఏపీలను అందజేయాలని వైసిపి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ చుండూరి రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుకు అండగా వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక అంబేద్కర్ భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు అర్జీ ఎంత చేసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తుందని విమర్శించారు. గత ఏడాదితో పోలిస్తే 7 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి అవసరం లేదని కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలో రైతులకు యూరియా అందక నానా ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు వ్యాపారులు యురియాను నిల్వచేసి అధిక ధరకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదలన్న, రైతుల అన్న, సంక్షేమ పథకాలు అన్న చిన్న చూపు అని విమర్శించారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో జగన్ను చూసి చంద్రబాబు నాయుడు నేర్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల బ్రహ్మానందరెడ్డి, దుంప రమణమ్మ, కటారి శంకర్, లంకపోతు అంజిరెడ్డి, బొట్ల సుబ్బారావు, బొట్ల రామారావు, కుట్టు బోయిన కోటి యాదవ్, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 9)
సూర్యలంక బీచ్‌లో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫెస్టివల్‌ను వేడుకగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్‌కు వచ్చే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, అధికారులు తదితరులు ఉన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com